నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం ఆగస్టు 06, 2024 www.navatelangana.com

నిధులు విడుదల చేసి తక్షణమే
నిజాంషుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలి

- యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చేపట్టాలి : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు


మాట్లాడుతున్న రమేశ్‌బాబు

నవతెలంగాణ-బోధన్

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని నిజాంషుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి ప్రభుత్వం తక్షణమే కావలసిన నిధులు విడుదల చేసి యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో నిజాంషుగర్ ఫ్యాక్టరీని సందర్శించి ఫ్యాక్టరీ ఎదుట నిరసన చేపట్టారు.

వివరాలు మెయిన్‌లో..

3 రోజులు ఉప్పల్వాయి రైల్వే గేట్ మూసివేత

నవతెలంగాణ-రామారెడ్డి



నేటి నుంచి 3 రోజుల పాటు ఉప్పల్‌వాయి రైల్వే గేటు రైల్వే గేటు మూసివేయనున్నట్టు రైల్వే అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే పనులు నిర్వహిస్తున్న సందర్భంగా.. మంగళ, బుధ, గురువారాల్లో రైల్వే గేటును పూర్తిగా మూసివేసి ఉంచనున్నట్టు తెలిపారు. ఉప్పల్వాయి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల, ఆయా గ్రామ ప్రజలు గమనించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకొని, రైల్వే శాఖకు సహకరించాలని కోరారు.


ఎన్నిక తారాచంద్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి

ఐడీసీఎంఎస్ చైర్మన్‌గా బీ.తారాచంద్ నాయక్

- ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఐడిసిఎంఎస్ (ది ఇందూర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ) నూతన చైర్మన్ గా బి.తారాచంద్ నాయక్ ఎన్నికయ్యారు. రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ, హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు ఐ.డి.సి.యం.యస్. లో నిజామాబాద్ అధ్యక్ష పదవి ఎన్నికల నిమిత్తం, ఎన్నికల అధికారి (డిప్యూటి రిజిస్ట్రార్, ఆడిట్ ఆఫీసర్) పి. రామమోహన్ కామారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఐడిసి ఎంఎస్ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. గాంధారి సొసైటీకి చెందిన పి. సాయన్న, రాంపూర్ సొసైటి కి చెందిన బి. తారాచంద్ నాయక్ ఇద్దరు నామినేషన్లు వేశారు. తదనంతరం పి. సాయన్న ఉప సంహరించుకున్నారు. దీంతో బి.తారాచంద్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించిన నియామకపత్రం అందజేశారు. ఈ ఎన్నికల నిర్వాహణలో ఎన్నికల అధికారితో పాటు యు.సాయిలు, ఆడిటర్ ఈ. సృజన్, జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు. ఈ ఎన్నికలు సజావుగా జరుగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎన్నికల ఆదికారి ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.

ఈ ఎన్నికలలో గెలుపొందిన బి తారాచంద్ నాయక్ మండవ వెంకటేశ్వరరావు అనుచరుడు. గతంలో టీడీపీ నుంచి ఆయన సన్నిహితుడుగా ఉంటున్నారు. బీఆర్ఎస్ పార్టీలోకి, ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి మారారు. గత మూడు టర్మ్ లుగా రాంపూర్ సొసైటీ చైర్మన్‌గానే బాధ్యతలు చేపట్టారు. అంతేకాకుండా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కూడా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన 30 సంవత్సరాలుగా వివిధ హెూదాలలో ఉన్నారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్ రాజీనామా చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఇంద్రసేనారెడ్డి ఇంచార్జ్ ఐడిసిఎంఎస్ చైర్మన్‌గా విధులు నిర్వర్తించారు.

అడ్డుకోవడంలో కాదు..
అభివృద్ధిలో పోటీ పడండి

- సొంత నిధులతో అభివృద్ధి చేస్తామన్న వారు ఎక్కడున్నారు..?
- కామారెడ్డిని స్మార్ట్‌సిటీగా మారుస్తా
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్
- రూ.240 కోట్లతో కామారెడ్డికి మంచినీటి సౌకర్యం కల్పించేందుకు నిధులు మంజూరుచేయించినట్టు వెల్లడి


జెండా ఊపి స్వచ్ఛదనం, పచ్చదనం ర్యాలీ ప్రారంభిస్తున్న షబ్బీర్‌అలీ

నవతెలంగాణ-కామారెడ్డి

అభివృద్ధిలో పోటీ పడాలే తప్ప.. అభివృద్ధిని అడ్డుకోవడంలో కాదని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కొందరు అభివృద్ధిని అడ్డుకోవడంలో పోటీ పడుతున్నట్టు తెలిపారు. కామారెడ్డిలో జరుగుతున్న అభివృద్ధి పై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులు తప్ప ఏమీ చేయలేక పోతున్నారని ఎద్దేవ చేశారు. కొందరు సొంత నిధులతో అభివృద్ధి చేస్తామని గాలి మాటలతో డబ్బాలు కొట్టి ప్రభుత్వం నుండి చేపట్టే అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారనీ విమర్శించారు. దంచి కొట్టే ఉపన్యాసాలు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఏమీ జరగడం లేదనీ, గాలి మాటలు నీటి మూటలుగా మారుతున్నాయన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో పనిచేయడానికి అధికారులు ఎవరు ముందుకు రావడం లేదనీ, ఇక్కడ పనిచేస్తున్న అధికారులు వేరే దిక్కు వెళ్లిపోతున్నారన్నారు.

కామారెడ్డి జిల్లా కేంద్రంలో వన మహెూత్సవం పచ్చదనం - స్వచ్ఛదనంపై మున్సిపల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీలు పాల్గొని అనంతరం ప్రసంగించారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలనీ, నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి ఆక్సిజన్ అందాలంటే ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటిన మొక్కలను సంరక్షించలేదని విమర్శించారు. కామారెడ్డి పట్టణానికి ప్రత్యేక నిధుల ద్వారా 240 కోట్లతో జలాల్ పూర్ నుంచి మల్లన్న గుట్ట వరకు తాగునీరు పైప్ లైన్ల కొరకు నిధులు మంజూరు చేయించినట్టు తెలిపారు. కామారెడ్డి మున్సిపాలిటీకి అమృత్ స్కీంమ్ కింద 93 కోట్ల పనులకు టెండర్లు పూర్తి చేసినట్టు తెలిపారు. కామారెడ్డిని స్మార్ట్‌సిటీ చేయడమే లక్ష్యమని అన్నారు.

కామారెడ్డి నియోజకవర్గానికి సాగునీరు కొరకు ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు పథకం కింద 1200 కోట్లు అవసరముండగా సీఎం రేవంత్ రెడ్డి 200 కోట్లు మంజూరు చేశారన్నారు. దీని ద్వారా 2,54,000 ఎకరాలకు సాగునీరు అందుతుందనీ, కామారెడ్డి పట్టణంలో కరెంటు సమస్య లేకుండా తీర్చడానికై త్వరలో కామారెడ్డి పట్టణానికి ప్రత్యేక నిధుల ద్వారా 133/11 సబ్ స్టేషన్ మంజూరు చేయిస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్ సంఘ సభ్యులు బ్యాంకుల నమ్మకాన్ని కోల్పోవద్దు

- ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారి అశోక్‌రెడ్డి



మహిళలకు మొక్కలు పంపిణీ చేసిన నోడల్ అధికారి అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డ్వాక్రా గ్రూప్ మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల నమ్మకం కోల్పోవద్దని రుణాల కిస్తీలు ఎప్పటికప్పుడు సక్రమంగా చెల్లించాలని ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారి అశోక్‌రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం స్వచ్ఛదనం, పచ్చదనంలో భాగంగా ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారి ఐఏఎస్ అశోక్ రెడ్డి ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, చంద్రయాన్ పల్లి గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ మహిళ సంఘ సభ్యులతో సమావేశమై సంఘాల పనితీరు గత 20 ఏళ్ల క్రితం ఉన్న సంఘాలు ఈ సంఘాలకు తేదీలు వాటి వివరాలను సంఘ సభ్యులకు అడిగి తెలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలు తెరపైకి వచ్చిన తర్వాత ఎలాంటి గ్యారెంటీ లేకుండా బ్యాంకుల ద్వారా 5000 రూపాయలను అందజేస్తున్నట్టు తెలిపారు. అదే నేడు ఒక్కొక్క సంఘానికి బ్యాంకులు ఎలాంటి గ్యారెంటీ లేకుండా 20 లక్షల రూపాయలు అందజేస్తుందన్నారు. రాబోవు రోజుల్లో ఒక్కొక్క సంఘానికి కోటి రూపాయలు కూడా ఇచ్చే అవకాశం ఉందన్నారు. బ్యాంకులో ఎవరైనా పోయి అడుగుతే 50,000 రుణం తీసుకోవడానికి అష్ట కష్టాలు పడి తంస పెట్టవలసి వస్తుందని అదే పదిమంది సభ్యులకు ఎలాంటి పూచీకత్తు లేకుండానే లక్షలాది రూపాయలు అందజేస్తున్నారని సంఘాలపై ఉన్న నమ్మకంతోనే అందజేస్తున్నారన్నారు. ప్రతి సంఘ సభ్యులు ధైర్యంతో ముందుకు వెళ్లాలని తీసుకున్న రుణాన్ని సద్వినియోగం చేసుకోవాలని తీసుకున్న రుణాలను ఎక్కువ ఆశపడి ఇతరులకు అప్పుగా ఇచ్చి ఇబ్బందుల పాలు కాకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి కష్టం వచ్చినా సంఘం అండగా ఉంటుందని తీసుకున్న రుణాలతోనే వ్యాపారం వృత్తి పిల్లలకు విద్య అది కూడా ఒక పెట్టుబడిగా ఉంటుందన్నారు. అనంతరం మహిళలకు మొక్కలను పంపిణీ చేసి వారి చేతనే మొక్కలను నాటించారు. ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, తహసిల్దార్ వెంకట్రావు, ఎంపీడీవో అనంతరావు, ఎంపీఓ రాజ్ కాంత్ రావు, డిఎల్ పిఓ శ్రీనివాస్, ఎపిఓ పోశెట్టి, కార్యదర్శి ప్రేమ్ లత, సౌమ్య, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు
మానవతా దృక్పథంతో సాయం చేయాలి

- సహాయనిధి సేకరించిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ నాయకులు



విరాళాలు సేకరించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేరళలోని వాయనాడ్ జిల్లా వరద బాధితుల సహాయ నిధి రూ.13,600 సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి పార్టీ రాష్ట్ర కమిటీ ద్వారా కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి పంపించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ.. కలెక్టర్ కార్యాలయంలో చైర్ టు చైర్ విరాళాల సేకరణ చేపట్టినట్టు తెలిపారు. అందరూ కూడా తరతమస్థాయిలో మానవతా దృక్పథంతో సహాయం అందించి ఏదైనా ప్రకృతి విలయానికి నష్టపోయిన వారికి చేయూతనివ్వడానికి మేమున్నామంటూ వారి సహాయ గుణాన్ని చాటుకున్నారని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం దాన్ని జాతీయ విపత్తుగా భావించి పూర్తిస్థాయిగా సహకరించాల్సిన బాధ్యతను విస్మరించి విలవిలలాడుతూ ప్రాణాపాయంలో కొట్టుమిట్టాడుతున్న వారి కష్టాలను రాజకీయం చేస్తూ మాట్లాడుతున్నారు. మానవసేవే మాధవసేవ అనే భగవద్గీత మార్గదర్శకాలని పక్కనపెట్టి రాజకీయాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క తీరుగా బిజెపి నాయకులు వ్యంగ్యంగా మాట్లాడతా ఉంటే దేశం దేశ ప్రజల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు. అయినప్పటికీ మీకు అండగా మేమున్నం అంటూ దేశ ప్రజల్లో భాగమైన సినీ తారలు, కొంతమంది వ్యాపారవేత్తలు, కర్ణాటక, తమిళనాడు లాంటి ప్రభుత్వాలు ముందుకొచ్చి కోట్ల రూపాయల విరాళాలు ఇచ్చి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. అందుకని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కమిటీ విరాళాలు సేకరించినట్టు తెలిపారు. వాటిని రాష్ట్ర కమిటీ ద్వారా కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపనున్నట్లు తెలిపారు. అలాగే వామపక్ష ప్రజాసంఘాలు కూడా ముందుకొచ్చి విరాళాలు సేకరించి పంపాలని అందుకు జిల్లా ప్రజలందరూ తమ మానవత్వపు గొప్ప మనసుని చాటుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వారికి సరిపడా జాతీయ విపత్తుల జాబితా పరిగణలోకి తీసుకొని అన్ని కోణాలలో సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుజాత, విగ్నేష్, నగర కమిటీ సభ్యులు నల్వాల నరసయ్య, కటారి రాములు పాల్గొన్నారు.

మోడీ పాలనలో
రైతుల బతుకులు అస్తవ్యస్తం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోతిరామ్


జెండా ఆవిష్కరించిన అభివాదం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-గాంధారి

దేశంలో మోడీ పాలనలో రైతుల కూలీల బతుకులు అస్తవ్యస్తమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోతిరామ్ అన్నారు. దేశంలో పాలన, వ్యవసాయంతో పాటు మొత్తం కార్పొరేటర్ల చేతుల్లోకి వెళ్లాయని అన్నారు. గాంధారి మండలంలోని పోతంగల్ కుర్దు గ్రామంలో సోమవారం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రోజురోజుకు ధరలు పెరుగుతున్న తరుణంలో మనుషుల బతుకులు ఆగమైందన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఉన్న పంట దళారుల పాలు అవ్వడం గాక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే దశలవారీగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రుణమాఫీ అనేది ఒక బూటకంలా కనపడుతుందని అన్నారు. 2016 నుంచి రుణమాఫీ అమలు చేయాని అన్నారు. ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ అందేలా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సలాబ్ కిషన్ రావు, ప్రకాష్, మధు, హనుమంతరావు సాయిలు, రాజు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో పసుపు ఆకు
బాయిలింగ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలి

- తహసీల్దార్‌కు విన్నవించుకున్న కలిగోట్ గ్రామ దళితులు
- ఇప్పటికే ఊరి డ్రయినేజీలు తమ కాలనీకే మళ్లించారని ఆవేదన


వినతిపత్రం అందజేస్తున్న దళితులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కలిగోటు గ్రామంలో ఎస్సీ కాలనీ దగ్గర్లో రైతు భవనం వద్ద పసుపు ఆకు బాయిలింగ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపి వేసి దళితులపై జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని దళితులు, దళిత సంఘాల నాయకులు కోరారు. కలిగోట్ గ్రామానికి చెందిన మాలమాదిగ మహిళలు సోమవారం తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భవనం వద్ద ప్రభుత్వం భూమిలో ప్రైవేటు సంస్థకు చెందిన పసుపు ఆకు ఉడికించే కంపెనీ ఏర్పాటు చేస్తున్నారని, ఫ్యాక్టరీని ఎస్సీ కాలానికి దగ్గర్లో ఉండటం వలన తమ కాలనీకి చెందిన సుమారు 250 కుటుంబాలకు భవిష్యత్తులో పసుపు ఆకు ఉడకబెట్టే కంపెనీ నుండి పొగ వాసన ఇతర వ్యర్థాల వలన తమకు, తమ పిల్లలకు రోగాలు సంక్రమించే అవకాశం ఉందని, భయంకరమైన వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ఇట్టి నిర్మాణము తక్షణమే నిలిపివేసి రైతుల ప్రయోజనాల కోసం ఇతర నిర్మాణుష్య స్థలంలో నిర్మాణం చేపట్టాలని కోరారు. ఇప్పటికే గ్రామం నుండి వచ్చే ఊరి కాలువలు మురికి నీరు మా కాలనీ చుట్టూ మళ్లించారని, దీనివలన ఇప్పటికే తమ పిల్లలు, తాము డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ జ్వరాల బారిన పడుతున్నామని తెలిపారు. ఇప్పటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని, మళ్లీ కొత్తగా మా కాలనీలో ఇట్టి ఫ్యాక్టరీ నిర్మాణం చేసి మా బతుకులను నాశనం చేయవద్దని కోరారు.

వీడీసీ మమ్మల్ని బహిష్కరిస్తదేమో..?

ఇట్టి విషయమై పై అధికారుల వద్దకు వెళ్లకుండా మా గ్రామం నందు మాకు విడిసి వారు అనేక ఆంక్షలు జరిమానాలు విధించే అవకాశం ఉందని, కావున ఇట్టి విషయంపై తమరిని కలిసినందుకు మాపై సంఘాలు పై కక్ష సాధింపు చర్యగా మమ్మల్ని విడిసి వారు బహిష్కరించవచ్చని, మాకు జరిమానా విధించే అవకాశం ఉన్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు. తమ గోడుపై సహృదయంతో అర్థం చేసుకొని వీడిసి పైన తగు చర్యలు తీసుకుని తమను ఆదుకోవాలని కోరారు.

బైక్ ఢీకొని వృద్ధురాలు మృతి


ఘటనా స్థలంలోనే మృతిచెందిన రెడ్డిగారి చిన్నమ్మ

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి ఎల్లారెడ్డి-కామారెడ్డి ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనం ఢీకొని రెడ్డి గారి చిన్నమ్మ (70) అక్కడికక్కడే మృతి చెందింది. ఎస్ఐ చైతన్యకుమార్ రెడ్డి వివరాల ప్రకారం.. సదాశివ్‌నగర్ మండలం ధర్మరావుపేటకు చెందిన రెడ్డి గారి చిన్నమ్మ కూతురు సుజాతను తాడ్వాయి మండలంలో ని కంకల్ కు వివాహం చేసి ఇచ్చారు. కూతురు సుజాత అనారోగ్యంతో బాధపడుతూ లింగంపేట్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూతురును సుజాతను చూడడానికి హాస్పిటల్ కు వచ్చింది. రాత్రి 7 గంటల సమయంలో కూతురుకు టీ తీసుకురావడానికి హాస్పిటల్ ఎదురుగా ఉన్న టీ కొట్టుకు వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చిన బైక్ వృద్ధురాలిని వెనుక నుంచి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పంచానామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

చెరుకు రైతులను మోసం చేసిన
గాయత్రి షుగర్ ప్యాక్టరీపై చర్యలు తీసుకోవాలి

- రైతుల రుణమాఫీని స్వాహా చేసిన యాజమాన్యం నుండి
- రికవరీ చేసి రైతులకు అందచేయాలి
- కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ ధర్నా


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టిన రైతులు, నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

చెరుకు రైతుల ను మోసం చేసిన గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలనీ కోరుతూ చెరుకు రైతులు సీపీఐఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ప్రభాకర్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ మాట్లాడారు. చెరుకు రైతుల పేరుతో యూనియన్ బ్యాంకులో క్రాప్ లోన్ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం చేసిన రుణ మాఫీ రూపాయలను కాజేసిన గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం నుండి మొత్తం రూపాయలు రికవరీ చేసి రైతులకు ఇప్పించాలని, రైతు లేకుండానే రైతు పేరా ఫ్యాక్టరీ యాజమాన్యానికి డబ్బులు ఇచ్చిన బ్యాంకు అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలో ఉన్నటువంటి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు సంబంధం లేకుండా రైతుల పేరిట మోసపురితంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ లో రుణాలు తీసుకోవడం దారుణం అన్నారు. ఈ విధంగా రైతులను మోసం చేసినటువంటి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యజమాన్యంపై, రైతులకు సంబంధం లేకుండా గాయత్రి షుగర్ యజమాన్యానికి రుణాలు ఇచ్చినటువంటి ఆనాటి బ్యాంక్ అధికారులు ఎవరున్నా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. సుమారు 2500 మంది రైతులకు చెందిన సుమారు 25 నుండి 30 కోట్ల రుణమాఫీ డబ్బులను స్వాహా చేసినట్లుగా స్పష్టమైందన్నారు. ఈ కుట్రకు పాల్పడిన గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు పెట్టి రైతుల రుణమాఫీ డబ్బులు రికవరీ చేసి రైతులకు అందించాలని మోసానికి సహకరించిన, పాత్ర ఉన్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

నాగిరెడ్డిపేట్ ఎస్సైగా మల్లారెడ్డి



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ ఎస్సైగా మల్లారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. నాగిరెడ్డిపేట్ ఎస్సైగా పనిచేసిన రాజు బదిలీపై వెళ్లడంతో మెదక్ జిల్లా చేగుంట ఎస్సై 2 గా పనిచేసిన మల్లారెడ్డి నాగిరెడ్డిపేట్ ఎస్సైగా సోమవారం బాధ్యతలు తీసుకున్నారు.

యువతి మిస్సింగ్


నేరెళ్ల అచ్యుత్యా

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని గాంధీ నగర్ కాలనీకి చెందిన యువతి కనిపించడంలేదని కేసు నమోదయిందని ఎస్సై తిరుపతి సోమవారం తెలిపారు. గాంధీనగర్ కాలనికి చెందిన నేరెళ్ల అచ్యుత్యా (19) ఆదివారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో వెళ్ళిపోయింది, తిరిగి రాకపోవడంతో తల్లి నేరెళ్ల నిర్మల ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తిరుపతి తెలిపారు. ఆచూకీ తెలిసినవారు ఎస్ఐ జక్రాన్‌పల్లి 8712659853కి తెలపాలన్నారు.

హైవే రోడ్లపై వాహనాలు నిలుపొద్దు

నవతెలంగాణ-బాల్కొండ


మాట్లాడుతున్న పోలీసులు

హైవే రోడ్లపై నిర్లక్ష్యంగా వాహనాలు నిలపవద్దని బాల్కొండ ఎస్ఐ మొహమ్మద్ యాసీర్ అరాఫత్ పలువురుని హెచ్చరించారు. ఇన్‌స్పెక్టర్ రమేష్, ఐఆర్ ఏడి బృందం, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా బృందంచే సంయుక్తగా సోమవారం దాడులు నిర్వహించారు. హైవే రోడ్లపై నిలిచిన వాహనాలను తొలగించారు. అనంతరం దాబా హెూటల్ యజమానులకు ఈ విషయమై కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, నేషనల్ హైవే సిబ్బంది పాల్గొన్నారు.


జక్రాన్‌పల్లి: మొక్కలకు నీరు పోస్తున్న అదనపు కలెక్టర్


ఆర్మూర్‌లో...


భీంగల్‌లో...


కమ్మర్‌పల్లిలో...

స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయాలి

- అధికారుల సూచన

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మహిళా సంఘాలు గ్రామస్థాయి అధికారులు స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ కుమార్ అన్నారు. మండలంలోని అర్గుల్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ పాల్గొని గ్రామంలో ఉన్న మహిళలు అధికారులతో మాట్లాడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నారాయణపేట రోడ్‌లో అవెన్యూ ప్లాంటేషన్‌ని సందర్శించి అడవి కదంబ మొక్కను నాటారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి తిరుమల ప్రసాద్, ఎంపిడిఓ సతీష్ కుమార్, తహసీల్దార్ కిరణ్మయి రవి, ఏపీఎం రవీందర్‌రెడ్డి, కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు గోర్త రాజేంధర్, మహిళా గ్రామ సంఘ ప్రతినిధులు, వివోఏలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనం పరిశీలించిన మండల స్పెషల్ ఆఫీసర్..

మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ పరిశీలించారు. అంతకుముందు గ్రామపంచాయతీ కమిటీతో పంచాయితీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌తో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ కుమార్, ఎంఈఓ శ్రీనివాస్, ఎంపీఓ యూసుఫ్‌ఖాన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం అశోక్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థాయి అధికారులు, పాల్గొన్నారు.

నారాయణపేటలో స్వచ్ఛదనం పచ్చదనం ప్రతిజ్ఞ..

మండలంలోని నారాయణపేట గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామస్థాయి అధికారులు స్వచ్ఛదనం పచ్చదనం ప్రతిజ్ఞ చేశారు.

స్వచ్ఛదనం పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి..

కమ్మర్‌పల్లి ఫొటో : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయగౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల ప్రత్యేక అధికారి హెూదాలో పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయన ర్యాలీ, గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. మొక్కలు నాటడం వాటి కార్యక్రమాలతో పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అంతకు ముందు ఎంపీడీవో రాజ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, మండల అధికారులు కలిసి భారీ సంఖ్యలో హాజరైన మహిళల ర్యాలీని ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయ గౌడ్, అధికారులు కలిసి శ్రమదానం చేసి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సదాశివ్, ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్, ఏపీవో విద్యానంద్, పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛధనం-పచ్చధనం' ప్రారంభం ఫొటో

ముప్కాల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 'స్వచ్ఛధనం-పచ్చధనం' కార్యక్రమంను సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అధికారులు, స్థానిక అధికార పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి ఆయా శాఖల అధికారులు ర్యాలీగా గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో మానవహారం చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారి స్రవంతి అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. మండల అభివృద్ధి అధికారి మహమ్మద్ ముజాఫరోద్దీన్ పిచ్చి మొక్కలను తొలగించేలా చర్యలు చేపట్టారు. 'స్వచ్ఛధనం-పచ్చధనం' కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయని అన్నారు. మంగళవారం తాగునీరు-వర్షపునీటి సంరక్షణపై కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. 7న డ్రైనేజీ-గుంతలు పూడ్చడం, 8న ఆరోగ్యం-వీధి కుక్కల బెడద, 9న ప్రభుత్వ సంస్థలు-బహిరంగ ప్రదేశాల శుభ్రతలపై కార్యక్రమాలు కొనసాగుతాయని గుర్తుచేశారు. ఆయా శాఖల అధికారులు కార్యక్రమ సరళిని పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్ ముజాఫరోద్దీన్, తహసీల్దార్ పి.శ్రీకాంత్, ఎంపీవో యం.డి.గౌస్ మోహిమోద్దీన్. అంగన్ వాడి సూపర్ వైజర్ మాధవి, పశుసంవర్ధక శాఖ అధికారి గౌతమ్ రాజ్, ఐకేపీ ఏపీఎం ప్రసాద్ రావు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు గౌతమి, రాజ్యలక్ష్మి, హన్మాండ్లు, నగేష్, విజ్ఞేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని చింతలూరు గ్రామంలో పచ్చదనం స్వచ్ఛందనం సందర్భంగా గ్రామంలో గ్రామస్థాయి అధికారులతో మహిళా సంఘాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి వెటర్నరీ డాక్టర్ శిరీష, కొలి ప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు రఘు, పంచాయతీ కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.


కంఠేశ్వర్: మొక్కలకు నీరు పోస్తున్న మేయర్, మున్సిపల్ కమిషనర్


ముప్కాల్‌లో...


నిజామాబాద్ రూరల్‌లో...

భీంగల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మొదటి రోజు పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్యం- పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను శుభ్రం చేసి, మంచినీటి ట్యాంకుల క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గున్నాల భగత్, కమీషనర్ రామకృష్ణ, కౌన్సిలర్ సిహెచ్ గంగాధర్, సతీష్ గౌడ్, ధరావత్ లింగయ్య, బొదిరె నర్సయ్య, నాయకులు మల్లెల ప్రసాద్, మూత లత లింబాద్రి, నల్లూరి శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ నరేందర్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : మండలంలోని అన్ని గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలను నిర్వహించారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఏర్గట్ల బట్టాపూర్, తడపాకల్ గ్రామాల్లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీల్లో పాల్గొని, గ్రామాల పచ్చదనం, పరిశుభ్రత కోసం ప్రజలతో ప్రమాణం చేయించారు. బట్టాపూర్ గ్రామంలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ శివ చరణ్,పంచాయతీ కార్యదర్శులు, విఓఎలు, ఆశ వర్కర్లు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

భీంగల్ రూరల్ : మండల స్పెషల్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జాగిర్యాల్, బడా భీంగల్, చెంగల్, మండలంలోని 27 గ్రామాల్లో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాలను చేపట్టారు. గ్రామస్థాయి అధికారులతో పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛదనం పచ్చదనంపై ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో స్వచ్ఛతపై మహిళా సంఘాలకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. పచ్చదనంలో భాగంగా గ్రామాలలో రోడ్ల వెంబడి మొక్కలు నాటించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ సంతోష్ కుమార్, ఉపాధి హామీ ఎపిఓ జి నర్సయ్య, పంచాయతీరాజ్ ఏఈ విక్రం, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్ : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఆర్ఆర్ చౌరస్తా నుంచి బొడ్డెమ్మ చెరువు వరకు కేంద్ర విద్యాలయం విద్యార్థులతో కలిసి ర్యాలీని సోమవారం నిర్వహించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నగర మేయర్ దండు నీతూకిరణ్ ప్రారంభిస్తూ ప్రజలలో అవగాహన కల్పించాలని, చెత్త రహిత నగరానికి ప్రజలందరూ సహకరించాలని, తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. ప్రతి ఒకరూ విధిగా మొక్కలు నాటాలని చెట్ల పెంపకానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందమకానంద్, డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, కార్పొరేటర్లు బట్టు రాఘవేందర్, సాయి వర్ధన్, మమత, ఇతర అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.

ఆర్మూర్ ఫొటో : పట్టణంలో నేడు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్‌రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు పాల్గొని ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ప్రజలకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పండిత్ పవన్ సాయిబాబా గౌడ్ ఆకుల రాము చిట్టి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్..

జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ పట్టణంలో "స్వచ్ఛదనం పచ్చదనం" కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని పిప్రీ, దేగాం చేపూర్ తదితర గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రాజాగౌడ్, తహసీల్దార్ గజానాను, లక్కం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో షెడ్యూల్ ప్రకారంగా గ్రామసభలు, వివిధ ఇన్‌స్టిట్యూషన్స్ పరిశీలన వనమహెూత్సవ కార్యక్రమంలు పారిశుధ్య నిర్వాహన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీనగర్ గ్రామపంచాయతీలో పచ్చదనం పారిశుధ్యం నిర్వహణలో భాగంగా జిల్లా ప్రజా పరిషత్ చీఫ్ ఎగ్జికుటివే ఆఫీసర్ బి.ఉష, ఎంపిడిఓ సుబ్రమణ్య, ఎంపిఓ ఎండి.ఇక్బాల్, ఎపిఎం మహేష్, సిసి సంతోష్, పంచాయతీ కార్యదర్శి సందీప్, డ్వాక్ర మహిళలు గ్రామ స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెట్, స్కాలర్ షిప్ బకాయిలు

వెంటనే విడుదల చేయాలి

- పీడీఎస్‌యూ కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ -నిజామాబాద్ సిటీ


ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చలో కలెక్టరేట్ నిర్వహించారు. బైపాస్ మీదుగా కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. పిడి ఎస్యు నాయకులను, విద్యార్థులను పోలీసులు అడ్డుకోగా, కలెక్టరేట్ ప్రధాన ద్వారం ముందు ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు నిజామాబాద్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్, డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థుల పట్ల కాంగ్రెస్ సర్కార్ కనికరం చూపడంలేదన్నారు. రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టే స్తోమత విద్యార్థులకు లేక కాలేజీవారు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఉన్నత చదువులకు ఇబ్బందుల దృష్ట్యా కొందరు పేరెంట్స్ అప్పులు తెచ్చి కాలేజీ ఫీజులు కడుతున్నారన్నారు. కానీ మెజారిటీ నిరుపేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేక, సర్టిఫికెట్లు కాలేజీలోనే వదిలేసి పైచదువులు ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థులు కాలేజీలు వదిలి, పార్ట్ టైం జాబులు చేసి ఫీజులు కట్టుతున్న దౌర్భాగ్య పరిస్థితి బంగారు తెలంగాణాలో నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన ధరల దృష్ట్యా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందక ప్రభుత్వ హాస్టళ్ళ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని విద్యార్థులు కోరుతున్నా రేవంత్ సర్కార్ పెడచెవిన పెడుతుందన్నారు. మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాల్సిన ప్రభుత్వం, కనీసం బకాయిలను కూడా విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ మెస్ చార్జీల బకాయిలను విడుదల చేయాలని, మెస్, కాస్మోటిక్ ఛార్జిలు పెంచాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కే. అశుర్, ఎల్.అనిల్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి చందు కోశాధికారి నిఖిల్ జిల్లా నాయకులు మహిపాల్, నాగేష్, రంజాన్,నసీర్,మంగా, సంతోష్, అరుణ్, శ్రీకాంత్, గోపాల్,సిద్దు నితిన్, వినయ్, సాయిరాజ్, శివ, రాజేష్, కిరణ్, జంపన్న,రామ్, లక్ష్మణ్ విద్యార్థి నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ లోకల్ కోర్టును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ముప్కాల్

మంగళవారం పెర్కిట్ 33/11 కేవి సబ్ స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కరానికై లోకల్ కోర్టును ఏర్పాటు చేస్తున్నట్లు పెర్కిట్ ఏడీఈ రాజేశ్వర్ సోమవారం రోజు ఒక ప్రకటనలో తెలిపినట్లు ముప్కాల్ ఏఈ రవి కుమార్ వెల్లడించారు. కావున పెర్కిట్ తో పాటు ఉమ్మడి బాల్కొండ మండలంలోని ముప్కాల్, మెండోరా మండలాల్లోని విద్యుత్ వినియోగదారులు తమ తమ విద్యుత్ సమస్యల పరిష్కారానికి మంగళవారం ఉదయం పదిన్నర గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగే విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టులో పాల్గొని సమస్యలను పరిష్కారించుకోవాలని సూచించారు. బాల్కొండ ఉమ్మడి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

యువతను చైతన్యవంతం చేయాలి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు

సామాజిక న్యాయం కోసం, లౌకిక సాంప్రదాయాల పరిరక్షణకు భవిష్యత్తు కార్యాచరణలో భాగం కావాలని, బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడడానికి యువతను చైతన్యవంతం చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు. సోమవారం స్థానిక కొత్త గంజిలోని మర్చంట్ అసోసియేషన్ హాల్‌లో సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య అధ్యక్షతన జరిగిన సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులను ఉద్దేశించి పశ్య పద్మ మాట్లాడుతూ.. సామాజిక న్యాయం కోసం, లౌకిక సాంప్రదాయాల పరిరక్షణకు భవిష్యత్తు కార్యాచరణలో భాగం కావాలన్నారు. జీవనాన్ని హుందాగా కొనసాగించడానికి పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని, సంఘటిత ఉద్యమాలకు, పోరాటాలకు పార్టీ ఆధ్వర్యంలో ఇతర వామ పక్ష పార్టీలతో కలిసి కొనసాగించడానికి పార్టీ బలమైన వ్యవస్థగా రూపుదిద్దుకోవాలని అన్నారు. కుల, మతాల పేరిట ప్రజలను విచ్ఛిన్నపరిచి ఉద్దేశపూర్వకంగా వ్యతిరేకతను పెంచడానికి, విడగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఒక మతం పట్ల మరొక మత ప్రజలను ఉసిగొల్పి ఘర్షణలు సృష్టించడానికి తద్వారా ఓట్లను పొంది వారికి లబ్ధి చేకూర్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి ప్రయత్నాలు తిప్పి కొట్టాలంటే సిద్ధాంతపరమైన రాజకీయపరమైన అవగాహనను మరింత పెంచుకోవడానికి ప్రయత్నించాలని అన్నారు. వామపక్ష పార్టీల మధ్య ఐక్యతను మరింతగా పెంచుకుంటూ ప్రజాస్వామ్య ప్రజాతంత్ర శక్తులను కలుపుకొని పోవాలని పిలుపు నిచ్చారు. ప్రజల హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారులను కార్పొరేట్ కంపెనీల అడుగుజాడల్లో పాలన కొనసాగిస్తున్న ఎన్డీఏ పాలనకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలను ఏకం చేయాలని అన్నారు. ఎన్డీఏ చేస్తున్న అరాచకాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. స్వతంత్రంగా ఉద్యమాలను పోరాటాలను నిర్వహించే విధంగా కార్మిక, కర్షక, మహిళ, యువజన తదితర ప్రజాసంఘాలను నిర్మాణాన్ని పెంచాలని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యంలో ప్రజా హక్కులను ప్రతి ఒక్కరు పొందేలా గ్రామస్థాయి నుంచి అవగాహన కల్పించాలన్నారు. అన్ని కులాల అన్ని మతాల ప్రజలు కలిసి బ్రతకడానికి సాంఘిక వాతావరణాన్ని సృష్టిండానికి సమాయత్తం కావాలని అన్నారు. లౌకిక సాంప్రదాయాల పరిరక్షణకు, నిరుద్యోగ సమస్య, అధిక ధరల అసమానతలను తొలగించడానికి పోరాడుతున్న ఇండియా కూటమితో కలిసి పోరాటాన్ని తీవ్రతరం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి దశరథ్, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు ఓమయ్య రాజన్న విట్టల్ గౌడ్, రాజన్న, రాజిరెడ్డి, స్వరూప రాణి, బాబ్రాజ్,మరియు పార్టీ,ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

మందకృష్ణ కృషితోనే

ఎస్సీ వర్గీకరణపై తీర్పు

నవతెలంగాణ-కంఠేశ్వర్


కంఠేశ్వర్ :పాలాభిషేకం చేస్తున్న నాయకులు

అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరకోసం కృషి చేశారని, నేడు ఎస్సి వర్గీకరణకు సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సరికెల పొశెట్టి మాదిగ అన్నారు. సోమవారం నిజామాబాద్ పట్టణంలో గాంధీ చౌక్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగల సమావేశాన్ని నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాదిగ అమరవీరులను వారి త్యాగాలను గుర్తు చేసుకుని మిఠాయిలు పంచుకొని నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సరికేల పొశెట్టి మాదిగ, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ, నిజామాబాద్ పట్టణం ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మహేష్ మాదిగ, ఎంఆర్పిఎస్, జిల్లా ఉపధ్యక్షులు రోడ ప్రవీణ్ మాదిగ, నవీన్, యాదగిరి, గాజుల రాం చంధర్, శేఖర్,అశోక్, యమున, సత్యక,మహిళలు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా సుప్రీం కోర్ట్ తీర్పు వెలువడిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ వివిధ గ్రామాల మాదిగ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి మండలం కేంద్రంలో సోమవారం పాలాభిషేకం చేశారు. అంతకుముందు మాదిగ సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ తలపెట్టిన వర్గీకరణ ఉద్యమ ఫలితంగా మాదిగలకు సరైన న్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో హస కొత్తూరు పోడేటి శంకర్, నాగపూర్ పాలేపు నర్సయ్య, రాజేశ్వర్, రవికిరణ్, ఉప్లూర్ రేణి విజయ్, పత్రి రవి, కమ్మర్ పల్లి పాలేపు గంగారాం, మైలారం సుధాకర్, బెజగాం గంగాధర్, క్రాంతి, శ్రవణ్, నరేందర్, గంగాధర్, సాయన్న, చరణ్, వంశీ, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దళితుల్లో సామాజిక సమానత్వం కోసమే వర్గీకరణ

జక్రాన్‌పల్లి : దళితులు సామాజిక సమానత్వం కోసం వర్గీకరణ చేపడుతున్నట్టు ఎమ్మార్పీఎస్సీ జిల్లా నాయకులు శ్యామ్ సోమవారం అన్నారు. మండలంలోని కలిగోట్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆనందం వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాదిగ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన శ్యామ్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ దళితుల్లో సామాజిక సమానత్వం రావడానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దళితుల్లో అసమానతలు ఉన్నాయని, గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణపైన వేసిన లోకూర్ కమిషన్, రామ్ చందర్ రాజ్ కమిషన్, ఉషా మేరా కమిషన్ తేటతెల్లం చేశాయని, దాని కనుగుణంగానే సుప్రీంకోర్టులో తీర్పు వెలువరించిందని, దళితుల్లో ఉన్న అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. చరిత్రత్మక తీర్పునిచ్చిన సుప్రీంకోర్టుకు మాదిగ సమాజం పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వల్ల ఏ కులానికి నష్టం లేదని, అందరికీ సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంకేపల్లి రాములు మాదిగ, నట భావన్న, కలిగోటు సంఘం అధ్యక్షులు భావన్న, నర్సయ్య సత్యం, దిలీప్, ఎంఎస్ఎఫ్ నాయకులు కనక శ్రీదీప్, వరుణ్ మహిళలు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సంబురాలు



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు సమ్మతిస్తూ తీర్పు ప్రకటించడంతో మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో, సాలూర మండలం తగ్గెల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీల వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. ఎస్సీల రిజర్వేషన్ వర్గీకరణలో మద్దతుగా నిలిచిన కేంద్ర ప్రభుత్వానికి, మాదిగల రిజర్వేషన్స్ కొరకు సుదీర్ఘ పోరాటం చేసిన మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్, బీజేపీ నాయకులు సిర్ప సుదర్శన్, రసంగారి భూమయ్య దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బస్ డిపో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మాట్లాడుతున్న ఇన్చార్జి డిపో మేనేజర్ సరితాదేవి

నవతెలంగాణ-బోధన్

బోధన్ బస్ డిపో ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం డిపోలో ఆర్టీసీ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి డిపో మేనేజర్ సరితా దేవి కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బోధన్ డిపో 1985 ఆగస్టు 5న ఆవిర్భవించిందని అప్పటినుండి నేటి వరకు ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి చెందిందని అన్నారు. ప్రయాణికులను వారి గమ్యస్థానంలో సురక్షితంగా చేర్చుతూ ఆర్టీసీ డిపో మంచి పేరు సాధించిందని అన్నారు. నేటికి కూడా పల్లె వాసులకు ఉత్తమ సేవలందిస్తూ ప్రయాణికుల మన్ననలు పొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ జానాభాయ్, ఎస్టీఐ లక్ష్మణ్, ఆఫీస్ సూపరింటెండెంట్ గిరి, ఎంసీ భూషణ్, ఏడీసీ రాణి, సూపర్ వైజర్లు ఉద్యోగులు పాల్గొన్నారు.



బోధన్: మొక్కకు నీరు పోస్తున్న ఆర్డీవో



బిచ్కుందలో...



భిక్కనూర్‌లో...



నసురుల్లాబాద్‌లో...

పర్యావరణమే కీలకం

- స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పలువురు వక్తలు
- కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన
- పలు సమస్యలు గుర్తింపు

నవతెలంగాణ-విలేకరుల బృందం

మానవ మనుగడకు పర్యావరణమే కీలకమని పలువురు వక్తలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం పలు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన కల్పించి పలు సమస్యలను గుర్తించారు.

బాన్సువాడను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలారాజ్

బాన్సువాడ(నసురుల్లాబాద్) : బాన్సువాడ మున్సిపల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలారాజ్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం బాన్సువాడ పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని గ్రామాల్లో పట్టణాల్లో పక్కగా అమలు జరిగేలా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బాన్సువాడ పట్టణంలో నేడు రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పలువాడల్లో స్వచ్ఛదనం పచ్చదనంపై ర్యాలీ నిర్వహించారు. మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాన్ని పట్టణ ప్రజలందరి సహకారంతో బాన్సువాడను మరింత అభివృద్ధి చెయ్యవచ్చునని అన్నారు. అలాగే మున్సపాలిటీ చైర్మన్ గంగాధర్ మాట్లాడుతూ.. నేటి నుంచి 9వ తేదీ వరకు పట్టణంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఉంటుందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలన్నారు. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడం కోసం వార్డుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. మున్సిపాలిటీలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో పట్టణం మరింత సుందరంగా మారిందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మేనేజర్ మల్లికార్జున్, నాయకులు అంజిరెడ్డి, క్రిష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్..

భిక్కనూర్ : భిక్కనూరు మండలంలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలు చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని, ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం, నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. భిక్కనూర్, బస్వాపూర్ గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రజిత, ఇంచార్జ్ ఎంపీడీవో, ఎంపీఓ రాజ్ కిరణ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మహేష్‌గౌడ్, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పాల్గొనాలి : ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్..

బోధన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ అన్నారు. సోమవారం కార్యక్రమంలో భాగంగా ఆయన బోధన్ మండలం లంగ్దాపూర్ గ్రామంలో పాల్గొని స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో, గ్రామ పెద్దలతో కలిసి గ్రామంలో పర్యటించి సమస్యలు గుర్తించారు. వాటిని పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. అలాగే బోధన్ సాలూర మండలాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రత్యేక అధికారులు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మధుకర్, మాజీ ఎంపీపీ గంగా శంకర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం రోజు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రభాకర్ చారి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో పచ్చదనంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పచ్చదనంపై నినాదాలు చేస్తూ మండల కేంద్రంలో ర్యాలీ చేశారు. ఐదు రోజులపాటు గ్రామాలలో పచ్చదనంపై పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చారి తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య పాల్గొన్నారు.

బిచ్కుంద : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రోజుల "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ ప్రత్యేక అధికారి, తహసిల్దార్ సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు, ప్రజలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసిల్దార్ మాట్లాడుతూ 9వ తేదీ వరకు గ్రామాల్లో చేపడుతున్న "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములై మండల కేంద్రాలతో పాటు, అన్ని గ్రామాల్లో చెత్తను తొలగించి, మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకంతో వచ్చే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. వన మహోత్సవం ద్వారా ఖాళీ స్థలంలో మొక్కలు నాటాలన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో సిబ్బంది రోగులను పట్టించుకోవడం లేదని మహిళలు ఫిర్యాదు చేశారు. బస్టాండ్ ఆవరణలో హోటల్ నిర్వాహకులు చెత్తాచెదారం బస్టాండ్‌లోనే వేస్తున్నారని బస్టాండ్ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతుందని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురాగా వెంటనే హోటల్లో యజమానులకు నోటీసులు ఇవ్వాలని తహసిల్దార్ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్‌ను ఆదేశించారు. అనంతరం ప్రధాన వీధులగుండా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కమల్ కిషోర్, నాయకులు నక్ష్ నాయక్, దర్పల్ గంగాధర్, బాలకృష్ణ, లింగురాం, ఆరోగ్య, ఐకెపి, అంగన్వాడి సిబ్బందితోపాటు డ్వాక్రా గ్రూప్ మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రోజుల స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నేటి నుంచి 9వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో చెత్తను తొలగించి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. అంతే కాకుండా ప్లాస్టిక్ వాడకంతో జరిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాల, అంగన్వాడి కేంద్రాల్లో పారిశుధ్య పనులు చేపట్టి ప్రజాప్రతినిధులతో యువకులు స్థానిక ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. వన మహోత్సవం ద్వారా ఖాళీ స్థలంలో మొక్కలు నాటాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మానవ మనుగడకు పర్యావరణమే కీలకమని పర్యావరణాన్ని కాపాడుకోవడానికి స్వచ్ఛదనం - పచ్చదనం దోహదపడుతుందని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ్, మండల ప్రత్యేక అధికారి కిసాన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు మహేందర్ రెడ్డి, చిప్ప మోహన్, కల్లూరి పండరి, సంజీవ్, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండలంలోని ఆయా గ్రామాలలో సోమవారం మొదటిరోజు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు చేత గ్రామాలలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజు, ఎంపిడివో నరేష్, ఏపిఎం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాగౌడ్, గ్రామ కార్యదర్శి శ్రవణ్‌కుమార్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : ప్రభుత్వం సోమవారం నుంచి వారం రోజులపాటు నిర్వహించే స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని బోధన్ మున్సిపల్ ఆధ్వర్యంలో అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో కాలనీవాసులతో ర్యాలీ నిర్వహించి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని రాకాసిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శంకర్ మాట్లాడుతూ.. పచ్చదనం స్వచ్ఛదనం ఆవశ్యకతను విద్యార్థులు వివరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు వృద్ధి చెందకుండా తగిన రక్షణ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలచంద్రం, మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, ఉపాధ్యాయులు నగేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి : పల్లెల్లో పచ్చదనం మరింత మెరుగుపడాలని, అప్పుడే గ్రామాలలో ఆహ్లాదకరమైన వాతావరణం తలపిస్తుందని ఎడపల్లి మండల శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి సిద్ది రామేశ్వరరావు అన్నారు. మండలంలోని జైతాపూర్ గ్రామంలో అంగన్వాడీ ఉపాధ్యాయులతో పాటు ఆశావర్కర్లు సంబంధితశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామపెద్దలు ర్యాలీ నిర్వహించారు. పచ్చదనం స్వచ్ఛదనం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి ఉపాధ్యాయులు వకుల దేవి, రైతులు కృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రత్యేక అధికారి అశోక్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మండలంలోని సదాశివనగర్ గ్రామపంచాయతీని సందర్శించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చేసిన పనుల పురోగతిని పరిశీలించారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కను నాటారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : తెలంగాణ ప్రభుత్వం నేటి నుంచి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం వివిధ గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎంపీఓ ప్రకాష్ తెలిపారు. ఎల్లారెడ్డి మండల పరిధిలోని రుద్రారం, మల్కాపూర్, మౌలాన్‌ఖేడ్ గ్రామాలలో ర్యాలీ నిర్వహించి పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించామని, మొక్కలు నాటి అనంతరం గ్రామసభలు నిర్వహించి గ్రామంలో నెలకొన్న సమస్యలను గురించి స్థానికుల ద్వారా తెలుసుకున్నామని ఎంపీవో ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలు దూరం..

రామారెడ్డి : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరబోవని పంచాయతీ కార్యదర్శులు ప్రజలనుద్దేశించి అన్నారు. సోమవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, టైర్లు, కొబ్బరి బోండాలు వంటి వాటి నీరు నిల్వ ఉంటే డెంగ్యూకు సంబంధించిన దోమలు వృద్ధి చెందుతాయని అన్నారు. నివారణ చర్యల్లో భాగంగా నీరు నిల్వ ఉండకుండా, చెత్త బండిలో వేయాలని సూచించారు. ఐదు రోజులపాటు ఈ కార్యక్రమం గ్రామాల్లో పరిశుభ్రత, పచ్చదనంపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గ్రామ సభలతో పాటు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఏపిఓ ధర్మారెడ్డి, ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఆయాలు, అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోతంగల్ : మండల కేంద్రంలో 9 వరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనాన్ని ప్రోత్సహించడానికి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో దాని ప్రకారం కార్యక్రమాలు నిర్వహించారు.

పలు గ్రామాల్లో నిర్వహించని స్వచ్ఛదనం పచ్చదనం..

పిట్లం : కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమానికి మండల ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో మొదటిరోజు నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కొన్ని గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించినప్పటికీ, కొన్ని గ్రామపంచాయతీలలో పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు గైర్హాజరయ్యారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొందరు సెక్రెటరీల నిర్లక్ష్యంతో పంచాయతీ సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తాము చెప్పిందే వేదం అన్నట్లు వ్యవహరిస్తున్నప్పటికీ సెక్రెటరీలు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మండల ఉన్నతాధికారుల నిర్లక్ష్యం మూలాన కొన్ని గ్రామపంచాయతీలలో ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు అందడం లేదని విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం స్పందించి స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రజలలోకి విస్తృతంగా చేర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.



పిట్లం: మొక్కలు నాటుతున్న పలువురు



పెద్దకొడప్‌గల్‌లో...



రామారెడ్డిలో...



సదాశివనగర్‌లో...

మరణించిన విద్యార్థి కుటుంబానికి యూనివర్సిటీ అండగా ఉంటుంది

- టీ.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి

నవతెలంగాణ-భిక్కనూర్



నివాళులర్పిస్తున్న పలువురు

మండలంలోని బిటిఎస్ వద్ద ఉన్న సౌత్ క్యాంపస్ విద్యార్థి గత శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. విద్యార్థి మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ సౌత్ క్యాంపస్‌లో సోమవారం సంతాప సభ నిర్వహించారు. అశ్రునయనాల మధ్య రిజిస్ట్రార్ ప్రో.యాదగిరి, సిఓఈ ప్రో.అరుణ, అధ్యాపకులు విద్యార్థులు ప్రీతమ్‌కు నివాళులు అర్పించి మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. అందరితో కలుపుగోలుగా ఉండే విద్యార్థి అకస్మాత్తుగా ప్రమాదానికి గురై మరణించడం అందరికీ దిగ్భ్రాంతిని కలిగించిందని తెలిపారు. విశ్వవిద్యాలయం నుంచి విద్యార్థి కుటుంబానికి అండగా నిలుస్తామని వివరించారు. సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నో ఆశలతో భవిష్యత్ కలలతో క్యాంపస్‌కు వచ్చిన విద్యార్థి కుటుంబానికి అండగా నిలబడతాడనుకున్న విద్యార్థి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అందుకు కామారెడ్డి ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డా.రాజేశ్వరి, అధ్యాపకులు డా.లలిత, డా.ప్రతిజ్ఞ, డా.హరిత, డా.అంజయ్య, డా.వీరభద్రమ్, డా.మోహన్‌బాబు, హాస్టల్ వార్డెన్‌లు డా.యాలద్రి, డా.సునీత, ఏపీఆర్ఓ డా.సరిత, డా.రమాదేవి, వైశాలి, దిలీప్, డా.వెంకట్‌రెడ్డి, డా.ఇంద్రకరణ్, డా.పోతన్న, డా.కనకయ్య, డా.రమేష్, డా.శ్రీనివాస్, సునీల్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్తు స్తంభంపైకి ఎక్కిన పాము

నవతెలంగాణ-వర్ని

చందూర్ మండలంలోని ఘన్ పూర్ గ్రామ శివారులో ఓ రైతు పంట చేలో ఉన్న విద్యుత్తు స్తంభంపైకి పాము ఎక్కింది. ఈ ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్తంభం పైకి పెద్దపాము ఎక్కడంతో జంపర్ కొట్టి వేయటంతో విద్యుత్తు సరఫరా నిలిచి పోయింది. ఇది గమనించిన రైతు విద్యుత్తు అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న లైన్‌మెన్ అక్కడికి చేరుకుని పరిశీలించారు. కర్రసాయంతో పామును తొలగించి విద్యుత్‌సరఫరాను పునరుద్ధరించారు.



పామును తొలగిస్తున్న లైన్‌మెన్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | ఆగస్టు 06, 2024 | www.navatelangana.com

రాత్రివేళ ప్రయాణ ప్రాంగణంలో ఇక్కట్లు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ టీఎస్ఆర్టీసి బస్‌స్టాండ్‌లో రాత్రి వేళల్లో ఆటో డ్రైవర్లు బస్టాండ్ ఫుట్‌పాత్ మీదకు రావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దూర ప్రయాణం చేసే వారు బస్సుల కోసం వేచి చూస్తున్నారు. ఆటోలు లోనికి రావడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


బస్టాండ్‌లో ఫుట్‌పాత్ సమీపంలో నిలిపిన ఆటోలు

రోడ్లను బాగు చేయండి

- అధికారులను విన్నవించిన కాలనీవాసులు

నవతెలంగాణ-బాల్కొండ

తమ కాలనీ రోడ్ల దుస్థితిని చూసి మండలకేంద్రంలోని కాలనీ మహిళల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. కాలనీలోని అంతర్గత రోడ్లు బాగు చేయాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్లపై నీరు చేరి గుంతలుగా ఏర్పడి మురికి నీరు నిల్వ ఉంటుందని, దానితో రోగాల బారిన పడుతున్నామని అధికారులు స్పందించి వెంటనే రోడ్లను మరమ్మతు చేయాలని కాలనీ మహిళలు ఏకమై సోమవారం బాల్కొండ పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి కు వినతిపత్రం అందజేశారు.


వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ముప్కాల్ కేజీబీవీ విద్యార్థినికి కాంస్య పతకం

- జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ


అథ్లెటిక్స్‌లో ప్రశంసాపత్రాలను అందుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-ముప్కాల్

ఆగస్టు 3న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కేజీబీవీ ముప్కాల్ పాఠశాల విద్యార్థినులు పాల్గొని పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చారని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జి.వినోద సోమవారం తెలిపారు. పాఠశాలకు చెందిన యూ.వర్ష 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని 400 మీటర్ల రన్నింగ్ పోటీలో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించినట్లు పేర్కొన్నారు. మరో 16 మంది విద్యార్థినిలు అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబర్చడంతో విద్యార్థులు ప్రశంసపత్రాలను అందుకున్నారని తెలిపారు. పాఠశాల పీఈటీ ప్రమీలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులుగా రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ-మోపాల్

భారతీయ కిసాన్ సంఘ్ నూతన కార్యవర్గం ఎన్నికలో భాగంగా భారతీయ కిసాన్ సంఘ్ కార్యదర్శి కొండల సాయిరెడ్డి అధ్యక్షతన సోమవారం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంగల్ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చామకూర భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కూచన్‌పల్లి పునాకర్, లక్క స్వామి దాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చామకూర సూర్యరెడ్డి, డి.సాయరెడ్డి, జనగాం భూమ్‌రెడ్డి, జిల్లా యువ ప్రముఖ్ సాయినాథ్‌రెడ్డి, తదతరులు పాల్గొన్నారు.

పిన్సిపాల్‌ని సన్మానించిన ఎన్‌ఎస్‌యుఐ నాయకులు

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జైపాల్ రెడ్డిని ఎన్‌ఎస్‌యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ రహిమాన్ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఎన్‌ఎస్‌యూఐ ఉపాధ్యక్షులు రహిమాన్ మాట్లాడుతూ. గతంలో ఏడు సంవత్సరాలకు పైగా విధులు నిర్వహించిన ప్రిన్సిపల్ అబ్బ చిరంజీవి సేవలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ కృష్ణ దాస్, అధ్యాపకులు జయానంద్ జాన్, రామ్ చందర్, శ్రీనివాస్ గౌడ్, క్రాంతి కృష్ణ, శ్రీకాంత్ అరుణ, శోభ, సత్యనారాయణ, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకులు సయ్యద్ రోహిల్, లక్ష్మణ్ చందు, ఈమాత్,రోమాన్, రామ్, సంతోష్ ,బన్నీ, హేమజా తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకత సాహిత్య కార్యశాల


మాట్లాడుతున్న ప్రవీణ్‌శర్మ

నవతెలంగాణ-ఏర్గట్ల

గరిపెల్లి ట్రస్ట్, పత్తిపాక ఫౌండేషన్ వారు సంయుక్తంగా తెలంగాణాలో 30 పాఠశాలను ఎంపిక చేసుకొని విద్యార్థుల మేధోశక్తిని పెంపొందించుట కోసం "సృజనాత్మకత సాహిత్య కార్యశాల"అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇందులో భాగంగా ఏర్గట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసుకున్నారని తెలుగు పండితులు,కార్యశాల రిసోర్స్ పర్సన్ ప్రవీణ్ శర్మ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి ప్రారంభించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ... దీనికోసం 6 నుండి 10 వ తరగతి చదవుతున్న 50 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని శిక్షణ ఇప్పించి, పిల్లలచేత చక్కని కథలు రాయించామని అన్నారు. అనంతరం విద్యార్థులందరికీ సోమవారం ప్రశంసపత్రాలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయులు ప్రసాద్, పవన్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

50 డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని బర్దిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త దయానందరెడ్డి తన వంతు సహాయంగా 50 డ్యూయల్ డెస్క్ బెంచ్‌లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు, ప్రధానోపాధ్యాయులు బి.సీతయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు దయానంద రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు

వ్యాధుల నివారణపై అవగాహన

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులకు మండల వైద్య సిబ్బంది సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులపైన అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం జక్రాన్ పల్లి వైద్యబృందం పాఠశాల, కళాశాలను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా విద్యార్థులకు (సీజనల్ వ్యాధులు) వర్షాకాలంలో వచ్చే వ్యాధులను గురించి అవగాహన కల్పించారు. వ్యాధులు రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. జ్వరాలతో బాధపడుతున్న విద్యార్థులను పరిశీలించి వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సక్రమ్ గారు, హెల్త్ సూపర్ వైజర్, పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

- సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మాస్‌లైన్ ఆధ్వర్యంలో ధర్నా


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా మాస్‌లైన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా మాస్‌లైన్ నాయకులు సారా సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణ సాధించుకున్న తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పదే పదే ప్రజలకు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నామన్నారు. అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు, రూ.10 లక్షలు, స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతన్న రుణాలను మాఫీ చేయాలని, పంటల బీమా పథకం జూలై, ఆగస్టు నెలలో అమలు చేయాలన్నారు. 20 ఎకరాల భూమి ఉన్నవారికి 10 ఎకరాల వరకు రైతు భరోసా ఏలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని, స్కాలర్ షిప్పులను, ఫీజు రియంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. బీడీ కార్మికులందరికీ ఎలాంటి షరతు లేకుండా రూ.4016 జీవన భృతి చెల్లించాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో ఏఆర్ఐ గంగాధర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా మాస్‌లైన్ నాయకులు సత్యనారాయణ గౌడ్, బి.అశోక్, జి.కిషన్, ఎం.సురేష్, గంగాధర్, మహమ్మద్, కిషన్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం ఎల్ ప్రజాపంథా మాస్ లైన్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. పోడు సాగు రైతులందరికీ పట్టాలిచ్చి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు జీవన భృతి ఇవ్వాలని తహసీల్దార్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎంఎల్ నాయకులు దేవారం, వాల్గోట్ సాయన్న, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

భీంగల్ : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకుడు రాజేశ్వర్ కోరారు. సోమవారం భీంగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీల్ని అమలు చేసి చూపిస్తామని ప్రజలకు హామీ ఇచ్చి 8 మాసాలు గడుస్తున్నా అమలుచేయడం లేదన్నారు. కార్మికులకు నెలకు 4016 రూపాయలు ఇవ్వాలని, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ పెంచి ఇస్తామన్న మాట అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథా) మండల నాయకులు జిలకర నడిపి .నర్సయ్య, జి.అరవింద్, కే.గంగాధర్, య.శ్రావణ్, సిహెచ్.రాజేశ్వర్, యు.అశోక్, నర్సయ్య, రవి, పిడిఎస్ యు నాయకులు పి.ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌కు సీసీ కెమెరాల అందజేత

- సన్మానించిన డిఎం, సీఐ మల్లేష్


సీసీ కెమెరాను ప్రారంభిస్తున్న డీఎం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి ఆర్టీసీ బస్టాండ్‌కు సిసి కెమెరాలను తనవంతు బహుమతిగా ఇందల్ వాయి మండలంలోని గౌరరం గ్రామానికి చెందిన అనిల్ కుమార్ గౌడ్ సీసీ కెమెరాలను అందజేశారు. బస్టాండ్లో పలుచోట్ల సీసీ కెమెరాలు బిగించిన అనంతరం సోమవారం నిజామాబాద్ డిపో-1 డిఎం సచ్చిదానంద, డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె మల్లేష్, ఎస్ ఐ మనోజ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆర్టిసి బస్టాండ్ సీసీ కెమెరాలు అందజేసిన అనిల్ కుమార్ గౌడ్‌కు డిపో డిఎం సిఐ పులమాలలు, శాలువాలతో సన్మానించారు. బస్టాండ్ లో సీసీ కెమెరాలు బిగించడానికి ప్రత్యేక కృషిచేసి పలువురు దృష్టికి తీసుకొని వచ్చిన ఇందల్ వాయి బస్టాండ్ కంట్రోలర్ దేవిదాస్‌కు వారు అభినందించారు.

బీడీ కార్మికులకు రూ.4వేల జీవనభృతి హామీ నేరవేర్చాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీడీ కార్మికులను ఆదుకోవడానికి 4000 రూపాయల జీవనభృతిని ఇస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న ఇంతవరకు జీవన భృతి అమలు చేయకపోవడం విచారకరమని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ అన్నారు. బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిచ్ పల్లి తాహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వనమాల కృష్ణ మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో సుమారు 7 లక్షల మంది పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నా రని అన్నారు. గతంలో నెలకు 26 రోజుల పని దొరికేదని ఇప్పుడు పరిస్థితులలో నెలకు 8 నుండి 12 రోజులు పని మాత్రమే దొరుకుతుందన్నారు. బీడీ పరిశ్రమలో చేతినిండా పని దొరకక కార్మికులకు కుటుంబ పోషణ భారమవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, కిషన్, సాయ గౌడ్, మురళి, గంగాధర్, మోహన్ ,లలిత, అమూల్య, లక్ష్మీ, బుచ్చవ్వ, అనిత, మమత, సుజాత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జేసి

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని అమ్రాద్ గ్రామంలోని జెడ్పీ హైస్కూల్, అంగన్ వాడి సెంటర్, హెూమ్‌షెడ్ మొక్కలను ఆలూరు మండలంలోని కల్లెడ గ్రామంలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసరాలను సోమవారం పరిశీలించారు. గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ముత్తాన్న, ఎంపీడీఓ క్రాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

పీజీ ఇంటిగ్రేటెడ్ కోర్సెస్ బ్యాక్ లాగ్ పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ ఎంఏ, ఎంకాం, ఎంఎస్ డబ్ల్యూ, ఎమ్మెల్సీ, ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ (ఏపీ ఈ, ఐపిసిహెచ్, ఐఎంబిఏ, ఒకటవ, మూడవ, నాలుగవ, ఏడవ, తొమ్మిదవ సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలు 05వ రోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. తెలంగాణ వర్సిటీ మెయిన్ క్యాంపస్, తెలంగాణ వర్సిటీ సౌత్ క్యాంపస్ బిక్నూర్, గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ నిజామాబాద్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి, ఎస్ఆర్ఎన్‌కె గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బాన్సువాడలో పరీక్షలు నిర్వహించారు. ఉదయం పరీక్షకు 179 మంది విద్యార్థులకు 167 మంది విద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం తెలంగాణ వర్సిటీలో మెయిన్ క్యాంపస్ లో జరిగిన పరీక్షల్లో 06 మంది విద్యార్థులకు గాను అందరూ హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలియజేశారు.

ముర్రుపాలు బిడ్డకు అమృతం

- ఘన్‌పూర్‌లో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియచేసే తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం ఘనపూర్ గ్రామంలో నిర్వహించినట్లు పల్లె దవాఖాన డాక్టర్ అరుణ్ కుమార్ తెలిపారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు (ముర్రుపాలు) బిడ్డకు అమృతం లాంటివి అని వివరించారు. తల్లి పాలు సంపూర్ణ ఆహారం అని అన్నారు. వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయని, అలాగే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయని డాక్టర్ తెలిపారు. పిల్లల మేధస్సు ను మెరుగుపరచడంలో తల్లి పాలు సహాయపడతాయన్నారు. గర్భిణి స్త్రీ లకు, బాలింతలకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ఎఎన్ఎం లు అరుంధతి, శైలజ, రజిత, అంగన్వాడీ కార్యకర్తలు శారదా, సవిత, జ్యోతి, నుస్రత్ ఆశ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది సవిత పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు

కోమన్‌పల్లి ఉన్నత పాఠశాలలో మానవహారం


మానవహారంగా ఏర్పడ్డ విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా మండలంలోని కోమన్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం మానవహారం నిర్వహించారు. ప్రజల ఆరోగ్యానికి సంభందించిన నినాదాలు , సూక్తులు రాసి ప్రదర్శించారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ ప్రజలకు ఆరోగ్య రక్షణ గురించి అవగాహన కలిగించారు. హెల్త్ వర్కర్స్ విద్యార్థులకు, ప్రజలకు ఆరోగ్య సూచనలు చేశారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ప్లకార్డులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయులు బి.వినోద్, చిన్నయ్య, గోపాల్, భగవంతురాం, జే.వినోద్, కోకిల నాగరాజు, రాగ సుధ, కారోబార్ నవీన్, ఏఎన్ఎం గిరిజ, ఆశ వర్కర్ శ్యామల , వంశీ కృష్ణ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ అంకిత్ కుమార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి/మాక్లూర్

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం మొదటి రోజులో భాగంగా సోమవారం డిచ్‌పల్లి మండలంలోని బర్దిపూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్)అంకిత్ కుమార్ పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు నాయకులు స్వయం సహాయక బృందాలు యువజన సంఘాలు, గ్రామపంచాయతీ కమిటీలతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి వ్యర్థాలను సేకరించి తడి చెత్తతో విధిగా కంపోస్టు తయారు చేయించాలని అన్నారు. గ్రామంలో ప్రతిరోజు ప్రాంతాల వారీగా వీధులు, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్ర పరచడం చెత్త ఎక్కువగా అయ్యే ప్రాంతాలపై దృష్టి సారించే విధంగా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్లు, పిహెచ్‌సీలో బస్‌స్టాప్‌లో మొదలైన వాటిని శుభ్రం చేయించాలని తెలిపారు. ప్రతిరోజు గ్రామపంచాయతీ ట్రాక్టర్‌తో వీధుల్లో ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించే విధంగా చూడాలని అన్నారు. గ్రామంలోని ప్రజలకు ప్లాస్టిక్ వాడకంవల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి వాల్ పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. గ్రామంలో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు శ్రమదానం చేసి తొలగించాలని అన్నారు. ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలతో కలిసి ఎంపిక చేసిన ప్రదేశంలో అవెన్యూ ప్లాంటేషన్ చేయించాలని సూచించారు. ప్రతి రోజు జరిగే పనులు, కార్యక్రమాలు విధిగా ఒక రికార్డు రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.యోహాన్ (డిస్టిక్ డిప్యూటీ కమిషనర్ లేబర్ డిపార్ట్మెంట్ నిజామాబాద్), యంపిడిఓ రవీందర్, యంపిఓ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, ప్రధానోపాధ్యా యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


అదనపు కలెక్టర్‌తో ర్యాలీగా వెళ్తున్న అధికారులు

మాక్లూర్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీ చైర్మన్ డి. విఠల్ రావు, మండల ప్రత్యేక అధికారి ముత్తన్న, ఎంపీడీఓ క్రాంతి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను నాటాలని తెలిపారు. ప్లాస్టిక్ వాడకంవల్ల అనేక సమస్యలు వస్తాయని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, మొక్కల్ని నాటారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు నరేందర్, సింగిల్ విండో డైరెక్టర్ కాశీనాథ్, ఎస్ఎంసి చైర్మన్ పద్మ గ్రామస్థులు, ఆశావర్కర్లు, అంగాన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం ఆగస్టు 06, 2024 www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-సదాశివనగర్

మండల పరిధిలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ శివారులో ఆదివారం రాత్రి ఎన్.హెచ్ 44పై గుర్తు తెలియని 20 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల మగ వ్యక్తిని గుర్తు తెలియని వాహనం కామారెడ్డి వైపు వెళుతుండగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. ప్రస్తుతం అతని శవాన్ని పోలీసులు కామారెడ్డి మార్చురీకీ తరలించారు. ఇతడిని ఎవరైనా గుర్తిస్తే సదాశివనగర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.


రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి

మద్యం తాగి.. చోరీ చేసి

- నికాల్‌పూర్‌లో దొంగతనానికి పాల్పడిన దుండగులు

నవతెలంగాణ-నందిపేట్

డొంకేశ్వర్ మండలంలోని నికాల్‌పూర్ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి పలువురు దుండగులు చోరీకి పాల్పడ్డారు. గ్రామస్తుల వివరాల ప్రకారం.. గ్రామంలోని బెల్ట్‌షాపులో ముగ్గురు దుండగులు మొదట మద్యం దొంగతనం చేశారు. అక్కడే ఆ మద్యాన్ని సేవించారు. అదే మత్తులో మొదట రెండు ఇండ్ల తాళాలు పగులగొట్టారు. అక్కడ ఏమీ లభించకపోవడంతో సమీపంలోనే తాళం వేసి ఉన్న రసూల్ అనే వ్యక్తి ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న వస్తువులు చిందరవందరగా పడేశారు. ఇంట్లో దాచి ఉంచిన రూ.10వేల నగదును ఎత్తుకెళ్లారు. దొంగతనానికి పాల్పడిన ముగ్గురిలో ఓ వ్యక్తి మద్యం మత్తులో గ్రామ సమీపంలోనే నిద్రపోగా.. గ్రామస్తులు గమనించి అతడిని నిలదీయడంతో తాను మరో ఇద్దరితో కలిసి దొంగతనం చేసినట్టు అసలు విషయం తెలిపాడు. దీంతో గ్రామస్తులు మరో వ్యక్తిని పట్టుకుని ఇద్దరికీ దేహశుద్ధి చేశారు.


ధ్వంసం చేసిన బీరువా

గ్రామం స్వచ్ఛదనంగా ఉండాలి

- బాన్సువాడ ఆర్డీవో రమేష్ రాథోడ్
- చీపిరి పట్టి రోడ్లు ఊడ్చిన ఆర్డీఓ

నవతెలంగాణ-విలేకరుల బృందం

బాన్సువాడ (నసురుల్లాబాద్) : బాన్సువాడ డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాలు, మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంతో శ్రీకారం చుట్టిందని, పట్టణ గ్రామ ప్రగతిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని బాన్సువాడ ఆర్డీవో రమేష్ రాథోడ్ అన్నారు. సోమవారం బాన్సువాడ మండలంలోని తడ్కోల్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆయన రోడ్లను శుభ్రం చేశారు. చిపిరి కట్ట చేత పట్టి గ్రామంలో ఉన్న చెత్తను తొలగించారు. స్థానిక తహశీల్దార్ వరప్రసాద్, ఎంపిడిఓతో కలిసి గ్రామంలో పలు వార్డులను తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలన్నారు. ప్రతి వార్డు ఎంతో శుభ్రంగా మారిందన్నారు. గ్రామాల్లో పట్టణంలో ప్రగతి ద్వారా శుభ్రం చేసిన వీధుల్లో, ఖాళీ స్థలాల్లో ఎలాంటి చెత్తచెదారం వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాన్సువాడ పట్టణ ప్రగతితో మున్సిపాలిటీ మరింత సుందరంగా మారిందన్నారు. ఎక్కడా ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దోమకొండ : గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. పలు వార్డులు, ప్రభుత్వ కార్యాలయాల్లో చీపురుతో రోడ్లను ఊడ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్, మాజీ ఎంపీపీ శారదా, ఇంచార్జ్ ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, నాయకులు శ్రీనివాస్, నర్సారెడ్డి, తహసీల్దార్ సంజయ్‌రావు, పంచాయతీ


బాన్సువాడ : చీపిరి పట్టి ఊడుస్తున్న ఆర్డీఓ

కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : మండల కేంద్రంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకాధికారి కె.సతీష్‌రెడ్డి మండల ప్రత్యేక అధికారి బావయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీగా వెళ్లి.. చద్మల్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎల్.రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఏపిఎం గంగరాజు, మాజీ ఎంపీటీసీ తూర్పురాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సంగని బాబా, గడ శంకర్, సీసీ రాజు, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, హైస్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామం పచ్చదనంతో కళకళలాడాలి : జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మికాంతారావు

మద్నూర్ : జుక్కల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామం స్వచ్ఛదనం పచ్చదనంతో కళకళలాడే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు అన్నారు. ప్రతి ప్రాంతాన్నీ ప్రకృతి వనం చేసే ప్రయత్నం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమమని తెలిపారు. ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు.

తహసీల్దార్ ఆధ్వర్యంలో ర్యాలీ..

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దఎక్లారా, సోమూర్ గ్రామాల్లో మండల తహసీల్దార్ ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, సోమూరు గ్రామ కార్యదర్శి భాస్కర్, పెద్దఎక్లారా గ్రామ కార్యదర్శి కృష్ణవేణి, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం విజయవంతం చేయాలి..

బిచ్కుంద : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రోజుల "స్వచ్ఛదనం పచ్చదనం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు ప్రజలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడారు. ఈరోజు నుంచి 9వ తేదీవరకు గ్రామాల్లో చేపడుతున్న "స్వచ్ఛదనం పచ్చదనం" కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములై మండల కేంద్రాలతో పాటు, అన్ని గ్రామాల్లో చెత్తను తొలగించి, మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కమల్ కిషోర్, నాయకులు నవ్ష్ నాయక్, దర్పల్ గంగాధర్, బాలకృష్ణ, లింగురాం, ఆరోగ్య, ఐకెపి, అంగన్వాడీ సిబ్బంది, డ్వాక్రా గ్రూప్ మహిళలు, ప్రజలు, పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని కూనేపల్లె గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులు చేపట్టిన గ్రామ ప్రత్యేక అధికారి హెచ్.శ్రీనివాస్, జిల్లా పరిషత్ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం, స్వచ్ఛదనం పచ్చదనం ప్రతిజ్ఞ, గ్రామస్తులకు అవగాహన ర్యాలీ తదితర కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శివకృష్ణ, క్షేత్ర సహాయకుడు యాదగిరి, స్థానిక నాయకులు రోడ్ల లింగం, నీరడి సాయిలు, శ్రీనివాస్‌గౌడ్, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామపంచాయతీ ఆవరణలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆశావర్కర్లు, అంగన్వాడీ ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ రాజేశ్వర్, ఏంయం శాంత శిరీష, గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ పద్మావతి, అంగన్వాడీ ఉపాధ్యాయులు బండ కళ్యాణి అనురాధ, తాటి విజయ, కుంట అనిత, రంజిత్‌గౌడ్, విష్ణువర్ధన్‌గౌడ్, గ్రామ యువకులు, మహిళలు, గ్రామస్తులు, పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు గైనిరాజమణి, అనసూయ, అంగన్వాడీ ఉపాధ్యాయులు తులసి, వీణ, రాజేశ్వరి, సుజాత, నాగమణి, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

వర్ని : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఉమ్మడి మండలాల్లో ప్రతి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ర్యాలీ చేపట్టారు. నినాదాలు చేస్తూ ప్రజలకు పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, యువజన సంఘాలు, హెల్త్ డిపార్ట్‌మెంట్ పాల్గొనాలని ప్రత్యేక అధికారి మధురిమ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వనజ, మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, సిసి లింగగౌడ్, అను, ఆశావర్కర్లు, సెకెండ్ ఏఎన్ఎంలు, యువజన నాయకులు బేగరి సుమన్, శ్రీను, భాస్కర్, ప్రజాప్రతినిధులు సాయగొండ, నీరడి కృష్ణ, గ్రామ అధ్యక్షులు లాలబోయి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ అయిన రైతులకు కొత్త రుణాలివ్వాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లెపు వెంకటేశ్

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

రుణమాఫీ అయిన ప్రతి రైతుకూ తిరిగి బ్యాంక్ రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘ జిల్లా కార్యదర్శి పల్లెపు వెంకటేశ్ డిమాండ్ చేశారు. సోమవారం రుద్రూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పల్లపు వెంకటేశ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకంలో బ్యాంక్ రుణం మాఫీ అయిన ప్రతి రైతుకూ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధరప్పా, లక్ష్మణ్‌బాబు, నెమలి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన మాజీ ఉపసర్పంచ్

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్‌కు కొత్తగా వచ్చిన ఎస్సై రంజిత్ కుమార్‌ను మోడెగాం మాజీ ఉపసర్పంచ్ మచ్చర్ల రాజును సోమవారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గౌడెల్లి గంగాధర్, కుంట ఆశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-వర్ని(మోస్రా)

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా క్షయ నిర్మూలన అధికారిని డాక్టర్ దేవి నాగేశ్వరి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ టీబీ లక్షణాలు గురించి అడగాలని సూచించారు. ఎవరైనా దగ్గుతో బాధపడితే తెమడ నమూనాలను సేకరించి పరీక్షలు చేయాలని సూచించారు. ఇది అంటువ్యాధి కాదని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ టీబీని గుర్తించడానికి సహాయపడాలని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, జిల్లా టిబి కోఆర్డినేటర్ రవిగౌడ్, ఘనరాజ్ తదితరులున్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్‌అలీ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ఎఫ్ ఫైళ్లను ముఖ్యమంత్రితో మాట్లాడి కామారెడ్డి నియోజకవర్గంలో దాదాపు 300 మందికి సీఎం సహాయనిధి నుండి నిధులు మంజూరు చేయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, శ్రీనివాస్ గౌడ్, భూమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డంప్ వేలం

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఇసుక డంప్‌ను తహసీల్దార్ జె.మల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం వేలం వేశారు. హంగార్గ ఫారంకు చెందిన దయాకర్‌రెడ్డి రూ.6000కు ఇసుక డంప్‌లను సొంతం చేసుకున్నారు. ఈ ఇసుకకు పర్మిషన్ ఈ నెల 6న ఉదయం 9గంటల నుంచి అదే రోజు రాత్రి 9గంటల వరకు ఉపయోగించుకోవాలని తహసీల్దార్ తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన ఓరగంటి లింబాద్రికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డితో కలిసి సోమవారం అందజేశారు. ఓరగంటి రమ్య, లింబాద్రిలకు కవల పిల్లలు జన్మించగా ఆసుపత్రిలో చికిత్స పొందగా, ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా.. రూ.38వేల విలువగల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లింబాద్రి వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఇన్చార్జి అధ్యక్షులు మద్దికుంట నర్సాగౌడ్, నాయకులు బండి ప్రవీణ్, మహమ్మద్ సల్మాన్, రఘోత్తమరెడ్డి, దుంపల బాలరాజు, తోట లింగం తదితరులు పాల్గొన్నారు.

హున్సలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలం హున్స గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాలపై, ముర్రుపాల ఆవశ్యకతపై సూపర్‌వైజర్ గంగావేణి బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం 7నెలల చిన్నారులకు అన్నప్రాస నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లావణ్య, రాధా, కమల, ఏఎన్ఎం గంగామణి, జీపీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఎస్సీ వర్గీకరణ వద్దురా కలిసుంటే ముద్దురా అనే నినాదాలు తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి వర్గీకరణ ఉపసంహరించుకోవాలని వినతిపత్రం అందజేశారు. మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా నాయకులు కన్వీనర్లు మీసాల సత్యం, సంఘీ రాజలింగం, ఆర్గనైజర్, కార్యదర్శులు ఎడ్ల రాజు, సుతరి సుధాకర్, కోశాధికారి తలారి బాలరాజు, పెరుమాండ్ల రాజా నర్సింలు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న రెవెన్యూ ఉద్యోగికి సన్మానం

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నాలుగున్నర సంవత్సరాలు మండల ప్రజలకు రెవెన్యూ కార్యాలయంలో సేవలందించి బదిలీపై వెళ్తున్న నక్కవార్ చంద్రశేఖర్‌ను మద్నూర్ మండల తహసీల్దార్ ఎమ్‌డీ ముజీబ్, కార్యాలయ సిబ్బంది సోమవారం ఘనంగా సన్మానించారు. సీనియర్ అసిస్టెంట్ విజయ్, గిర్దవార్ శంకర్, జూనియర్ అసిస్టెంట్‌లు రవి కుమార్, బాలరాజు, కావేరి, రికార్డ్ అసిస్టెంట్‌లు హన్మాండ్లు, రాజేశ్వర్, నర్సింలు, కంప్యూటర్ ఆపరేటర్లు సతీష్, ముస్తఫా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని పెద్దతడుగూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ గంగాధర్ తల్లి కొండ సాయవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పెద్దతడుగూర్‌ను సందర్శించి కొండా గంగాధర్‌ను పరామర్శించారు. తల్లి మృతి పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మద్నూర్, జుక్కల్ మండలాల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-బోధన్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం బోధన్ పట్టణంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మహాలక్ష్మి ఆలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసాగించారు. అనంతరం కార్యాలయ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ.. బీడీ కార్మికులకు ఎలాంటి కటాఫ్ డేట్ లేకుండా చేయూత పథకంలో 4016 అమలు చేయాలని అన్నారు. అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని, సొంత స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వాలని కోరారు. రేషన్ కార్డులు లేని వారందరికీ రేషన్ కార్డులను ఇవ్వాలని, రైతుబంధు పథకం అర్హులైన రైతులందరికీ పెట్టుబడి సహాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 ఇవ్వాలని, గృహలక్ష్మి పథకం కింద ప్రతి ఒక్క మహిళకు పింఛను ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. వాగ్దానాం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్, ఐఎఫ్టియూ నాయకులు, ఇర్షద్, ఏఐపికేఎస్ నాయకులు సిహెచ్ గంగారాం, పి. శంకర్, బి. సాయిలు, పి ఓ డబ్ల్యు పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి, జిల్లా నాయకురాలు బీపాషా బేగం, సిహెచ్ లక్ష్మీబాయి, ఐఎఫ్టీయు నాయకులు బాబుమియా, మోహన్, అరుణ్ యాదవ్, ఎస్.కె సలీం, వివిధ ప్రజాసంఘాల నాయకులు, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

మదర్ చైల్డ్ కిట్లు అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిహెచ్‌సి వైద్యులు సురేష్ మదర్ చిల్డ్రన్ కిట్లను సోమవారం అందజేశారు. మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన కుంట సుప్రియ సాధారణ కాన్పు అయినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది దోమల శ్రీధర్, రజిత, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి వ్యవస్థను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణ వాసులకు తాగునీటిని అందించే బోధన్ పట్టణంలోని రాకాసిపేటలో గల తాగునీటి వ్యవస్థ ఫిల్టర్ బెడ్‌ను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు తాగునీటిని అందించే ఫిల్టర్ బెడ్ ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలో జనాభాకు అనుగుణంగా తాగునీటి వ్యవస్థకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పట్టణంలో తాగునీటి సరఫరా చేసే వాటర్ బెడ్‌ను పలు ప్రాంతాలలో నిర్మాణం చేయనున్న నీటి ట్యాంకుల స్థలాలను పరిశీలించారు. బోధన్ పట్టణానికి మంచినీటి వ్యవస్థను మెరుగుపరచడానికి వీలుగా పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రజలకు మెరుగైన నీటి సరఫరా అందించే విధానంపై అధికారులతో చర్చించారు. పంప్‌హౌస్‌లో అవసరమైన సౌకర్యాలపై చర్చించారు. నీటి శుద్ధీకరణ ప్లాంట్‌ను పరిశీలించారు. నీటి నిల్వలపై అధికారులతో చర్చించారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీటి సరఫరాకు అవస రమైన ట్యాంకు నిర్మాణాలపై అధికారులను ఆదేశించారు. శక్కర్‌నగర్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీ, బెల్లాల్ రహదారి వద్ద స్థలాన్ని పరిశీలించారు. నర్సాపూర్ వద్ద నీటి సౌకర్యం కోసం అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. నీటి సరఫరాకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శంకర్, తహసిల్దార్ విఠల్, ఏఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ డివిజన్ అధికారి మున్ని, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ శర్మ, ఏజిపి మహమ్మద్ గౌశుద్దీన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గడుగు గంగాధర్, బిల్లా రామ్మోహన్, పులి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్, కౌన్సిలర్లు శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, శ్రీకాంత్ గౌడ్, ధూప్ సింగ్, పౌల్, అంకు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, తదితరులున్నారు.


వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

బుద్దె రాజేశ్వర్ విగ్రహ ఏర్పాటుకు ఏర్పాట్లు

నవతెలంగాణ-బోధన్

సాలూర గ్రామ మాజీ ఎంపీటీసీ బుద్దే రాజేశ్వర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి బోధన్, సాలూర మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు బుద్దె రాజేశ్వర్ అభిమానులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 19వ తేదీన సాలూర మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు సమీపంలో వారి బంధువుల క్షేత్రంలో బుద్దె రాజేశ్వర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి సోమవారం వివిధ గ్రామాల పెద్దలు స్థల పరిశీలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సాలూరా మండల ఏర్పాటుకు విశేష కృషి చేసిన బుద్దె రాజేశ్వర్ ఆయన సేవలు మరువలేనివని అన్నారు. అలాగే సాలూర లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు కోసం ఆయన అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. ఆయన జ్ఞాపకార్థం గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేయడానికి ఆయన అభిమానులు, ముఖ్య నాయకులు తరలిరావడం అభినందనీయమని అన్నారు. కావున ఈనెల 19వ తేదీన బుద్దె రాజేశ్వర్ విగ్రహ నిర్మాణం కోసం భూమిపూజ కార్యక్రమానికి ఉమ్మడి మండలం నుండే కాకుండా బోధన్ నియోజకవర్గం నుండి అభిమానులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు చింతం నాగయ్య, షేక్ అమీర్, పల్లెంపాటి కృష్ణ ప్రసాద్, ఎంపిటిసి వెంకట్రావు, కొప్పర్తి క్యాంప్ బుజ్జి, జాడిజమాల్పూర్ నర్సయ్య, సాలూర గ్రామపెద్దలు వెంకటి పటేల్, బోర్ర గంగయ్య, సింగడి పాండు, గాండ్ల రాజేశ్వర్, దత్తు, సంజీవ్, లక్ష్మణ్, సర్దే సాయిలు, శివకాంత్, ప్రకాశ్, ఖదీర్, సాలూర షకీల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తునూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో సోమవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, లయన్స్ కంటి ఆసుపత్రి నేత్ర వైద్య సహాయ అధికారి హరికిషన్‌రావు ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. శిబిరంలో 78 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా.. అందులో 21 మందికి మోతిబిందు ఉన్నట్టు గుర్తించారు. వారికి కంటి ఆపరేషన్ నిమిత్తం ఐఓఎల్ బాన్సువాడ కంటి ఆసుపత్రికి పంపించారు. 26 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి కంటి అద్దాలు అందజేశారు. మిగతా వారికి చిన్న చిన్న కంటి సమస్యలున్నట్టు గుర్తించి మందులు ఇచ్చారు. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించినందుకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏఎన్ఎం సిహెచ్ భాగ్యశ్రీ, ఆశావర్కర్లు లావణ్య లక్ష్మి, కళావతి, రేణుక, సునీత, సంగీత, పద్మ, సంధ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంగారెడ్డి, గ్రామ అధ్యక్షులు చిందం రాజయ్య, మండల యూత్ ప్రెసిడెంట్ అన్వేష్‌గౌడ్, ఎస్సీ సెల్ మండల జనరల్ సెక్రెటరీ జగ్గ బాలరాజ్, సీనియర్ నాయకులు నల్ల మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, మాజీ ఎంపిటిసి బీరయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు కోతి మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఆసరాజు, శ్రీనివాస్, సాదక్ అలీ ప్రసాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకుడు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కలి సాయిరెడ్డి జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపులో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఎమ్మెల్యే పార్టీ ఖండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు మహేందర్‌రెడ్డి, చిప్ప మోహన్, సంజీవ్ కుమార్, కల్లూరి పండరి, శ్యామప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-కామారెడ్డి

సమాజంలో క్రియాశీలకంగా ఉన్న విద్యా రంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే కెసిఆర్‌ను తెలంగాణ సమాజమంతా ఎలా విస్మరించిందో అదే గతి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని పిడిఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి జి.సురేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కెసిఆర్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నవీన్, ప్రవీణ్, శ్రీనివాస్, శ్రీకాంత్, మహేష్, నవీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONARABLE DIST JUDGE AT, KAMAREDDY
IA.NO. 322 of 2022

BETWEEN:
Haji s/o Md Afzal
..... Petitioner
AND
Md Azeez Khan & Others
...Respondents

To,
1 Abdul Hameed s/o Shadullah R/o H.No.6-49/324,Driver Colony. Kamareddy Town & Dist (T.S) (Respondent No -2)
2.Basheer s/o Ahamad R/o H.No.8-63,Driver Colony Kaareddy Town & Dist (T.S) Respondent No 4
3.Ahmed s/o Yousuf Sahab R/o Driver colony Kamareddy Town & Dist (T.S) Respondent No 6

Whereas the Petitioners filed the above IA for Condone the delay in filing the Appeal against you and Others, several times summons were sent to you,but the same were returned un-served and the court has ordered for paper publication for service of Notices upon you and the above case is posted on 12-08-2024 at 10-30 AM for your appearance and filing written statement.

Therefore you are hereby informed to appear before the said court on the said date of hearing by person or through pleader other wise the matter will be determind in exparte

// BY THE ORDER OF THE COURT //
Sd.-
P. RATNAKAR RAO
ADVOCATE, KAMAREDDY
Cell: 9393009414

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT NIZAMABAD
(In the matter of Indian Succession Act)
S.O.P.No.13 of 2024

Between:
Smt. Aare Indira & another
...Petitioners
and
1) Assistant Treasury Office, Divisional Sub-Treasury Office, Armoor, DST Office Armoor of Nizamabad District.
2) District Treasury Office, DTO, Subash Nagar, Nizamabad
3) Whom-so-ever it may concern.
...Respondents

To,
Whom-so-ever it may concern.

Take notice that the above named Petitioners filed the above petition for grant of the succession certificate to withdraw the amount of Rs.2,21,280 lying with the respondent no.1 office in the name their deceased brother Metpalli Doulath Rao S/o. Metpalli Laxman, a retired from the service while working as Fitter in Irrigation Department, Government of TS. The above petition is posted to 23-8- 2024 calling for any objections for issuing the succession certificate to the petitioners. Therefore if anybody has objections for issuing the succession certificate to the petitioners, he/they shall appear either in person or through an advocate before the court of the Senior Civil Judge, Nizamabad on **23-8-2024 at 10-30 AM** and put forth the objections if any failing which the matter will be decided without any objections.

// By the order of the court //
Sd/-
B.SAYA REDDY,
ADVOCATE, NIZAMABAD